# అంచనా

పి.యస్వీ. రమణారావు



మీనాక్షితో పరిచయం చాలా అనుకోకుండా జరిగింది నా జీవితంలో. పరిచయం అయిన క్షణానికి ఆమె మీనాక్షిగారు.

ఆ క్షణంలో ఒళ్ళంతా చుట్టి పెట్టిన ఆనాటి తియ్యటి అనుభూతి జీవితమంతా గుర్తుంచుకో దగ్గ అనుభవ విశేషం.

ఆమెని జీవితంలో మొట్టమొదటిసారి చూసిన ఏ మగాడి కయినా, ఎలాంటి మగాడి కయినా అలాంటి అనుభవం కలిగి తీరడానికి గల కారణం— మహోన్నతమైన ఆమె అందం.

అంతంత కళ్ళల్లోంచి వెలుగుల్ని దూసుకొచ్చే ఆమె చూపులు, ఎర్రటి బుగ్గల మీదుంచి జారి ఆ ఎర్రటి పెదవుల మీద విశ్రమిస్తూ చిందులు వేసే నవ్వుల కాంతులు, ఒక్క చిరునవ్వు ద్వారా మనసుని పూసి పూసి చెరిపే అలజడి జన్మకి మరిచిపో గలగడం ఏ మగాడి కయినా ఎలా సాధ్యం?

దయతో ఆమె అనుగ్రహించే ఒక్క చూపు కోసం అప్పటిదాకా ఎంతమంది మగాళ్ళు ఆమె కాళ్ళ దగ్గిర బానిసలుగా పడి ఉన్నారో తెలియదు కాని ఆమెని చూసిన మొదటి క్షణంలో ఆ ఘడియ కోసం వేచి ఉండటంలో ఈ బతుకంతా వ్యర్థమయిపోయినా ఫరవాలే దనిపించింది.

చాలా గమ్మత్తుగా జరిగింది ఆమెతో పరిచయం.

జీవితపు రద్దీలోంచి ఏడాది కొకసారయినా తప్పుకుని, తిరుపతి కొండమీదకు వెళ్ళి, ఆ ప్రశాంత వాతావరణంలో వారంరోజులు గడిపిరావడంలో కలిగే ఆహ్లాదం వల్ల మానసికంగా బలం చేకూరు తుందని నా కున్న కొద్ది నమ్మకాల్లో ఒకటి.

ఆ సారి యాత్రికుల రద్దీ ఎక్కువగా ఉండటం చేత ఎంత ప్రయత్నించినా సింగిల్ కాటేజి దొరక్క, పోటీలో ఉన్న ఒక్క డబుల్ కాటేజీ తీసుకుని అద్దెను ఇష్టపడి ఒకటి తీసుకుంటున్న సమయానికి ఎవరిదో సిఫార్సు ఉత్తరం తీసుకుని కాటేజి కోసం ఆదరా బాదరాగా వచ్చా రాయన.

ఆయన పట్టుకొచ్చిన ఉత్తరం సాంతం చదివి 'సారీ సర్. . . ఉన్న ఒక్క కాటేజీ బుక్కయి పోయింది. . . ఐ కాంట్ హెల్ప్ యూ' అన్నాడు గుమాస్తా.

ఆ మాటలతో దిగాలు పడిపోయిన ఆయన స్థితిని పరిశీలనగా చూశాను. ఏభయ్యేళ్ళ దగ్గిర దగ్గిర ఉంటాయేమో ఆయనకి. అలా ఉన్నట్టు కనిపించకుండా ఉండే ప్రయత్నం ఆయన వేషంలో చాలా కనిపిస్తోంది. మనిషి చాలా దర్జాగా ఉన్నాడు.

"టి.బి. పేషెంట్స్ హాస్పిటల్లో ఎంత కాస్ట్లీ రూమయినా సరే. . ." అన్నప్పుడుకూడా ఎంతో హుందాగా ఉంది.

"ఎక్కడా ఖాళీ లేదు సార్." గుమాస్తా ఖచ్చితంగా అనేసరికి. దిగాలుగా వెనక్కి తిరిగిన ఆయన్ని అనుసరిస్తూ "మీ రొక్కరేనాండీ?" అని అడిగాను.

"కాదండీ. . . నా మిసెస్‌కూడా ఉంది" అన్నా డాయన.

"సింగిల్ కాటేజి గురించి ఎంత ప్రయత్నించినా దొరక్క పోయేసరికి ఆఖరికి ఈ డబుల్ కాటేజీ తీసుకోవాల్సొచ్చింది. మీకు అభ్యంతరం లేకపోతే మీరిద్దరూ అందులో ఉండొచ్చు. అంతా కాటేజీ నే నొక్కణ్ణే ఏం చేసుకుంటాను?" అన్నాను ఆయన పరిస్థితికి జాలిపడి.

"చాలా థాంక్సండీ. . . నిలబడటానికికూడా చోటు లేకుండా ఉంటే అభ్యంతరమేముంటుంది లేండి. కాని మీకు శ్రమ కాదు కదా?" అంత దర్జాగా ఉన్న మనిషీ పరిస్థితికి లొంగిపోయి ప్రాధేయ పడుతూ అన్నాడు.

"నథింగ్...పదండి వెళ్దాం." అంటూ బయటకు నడిచాను.

శీతాకాలం ఉదయం కావటం వలన ఏడు గంటలు కావస్తున్నా మంచు దట్టంగా కురుస్తోంది.

కొండమీదకు గుంపులు గుంపులుగా వాలుతున్న తెల్లటి మబ్బుల్ని చీల్చుకుని బయట పడాలని వెలుగు రేఖలు శత విధాల ప్రయత్నం చేస్తున్నాయి.

అంత ఎత్తున బంగారు కాంతులీనుతూ ఆలయ శిఖరం అందంగా మెరిసిపోతోంది.

పవిత్రమైన వేద పఠనం కొండంతా ప్రతి ధ్వనిస్తోంది

ఆ అందమంతా ఒక ఎత్తు అయితే— పాలనురగ లాంటి తెల్లటి చీరమీద ఎర్రటి స్వెట్టరు వేసుకుని, ఒత్తయిన పొడుగాటి జడ భుజం మీదుంచి ఎత్తుల్ని, ఒంపుల్ని ఒరుసుకుని జారిపడుతూ ఆకాశం నుంచి మబ్బుల మీద అప్పుడే కిందికి దిగుతోన్న ఉషా సుందరిలా ఒయ్యారంగా బయట నిల్చున్న ఆమె సోయగమంతా ఒక ఎత్తు.

అంత అందాన్ని నా జన్మలో చూడటం అదే మొదటిసారేమో రెప్ప పడలేదు.

"నా ఆవిడ... మీనాక్షి ..." అన్నాడాయన.

"నమస్తే" అందామె [illegible] రెండు చేతులూ జోడించి.

విశాలమైన ఆమె తెల్లటి నుదురు మీద జారి పడే చిక్కటి చీకటి కురుల మధ్య నుంచి పవిత్రంగా మెరిసిపోయే గుండ్రటి కుంకుమ బొట్టు ముందు, తూర్పు కొండల మధ్య నుంచి నల్లటి మబ్బుల్ని చీల్చుకుని అప్పుడే పొడుచుకొచ్చిన సూర్యుడు కాంతి విహీనంగా ఉన్నాడు. ఆ పారవశ్యంలో మౌనంగా చేతులు జోడించాను.

"ఒక్క కాటేజీ కూడా లేదు. ఆఖరి కాటేజీ ఈయన ఇప్పుడే తీసుకున్నారు. ఒక్కరేగా—డబుల్ కాటేజీ కదా—మనల్ని అందులో ఉండమంటు న్నారు—" ఆయన చెప్తున్నాడు.

నాకేం వినబడటంలా. ఆమె నుంచి దృష్టి మళ్ళించాలంటేనే నాకు ఆ ఒక్క క్షణమూ వృథా అయిపోతుందేమోనన్న పిసినారి తనం పట్టుకుంది.

"చాలా థాంక్సండీ—"

సుమధురమైన సంగీతంలా ఆమె తియ్యటి స్వరం నా చెవుల్ని తాకినప్పుడు నా గుండెల్లో

ఆ క్షణం కలిగిన అనుభూతి నే నెన్నటికీ మరిచి పోలేనిది.

"వెళ్దామాండీ?" అడిగాడాయన, ఏం మాట్లాడకుండా నిలబడి పోయిన నన్ను చూసి.

అప్పటి దాకా ఆ తన్మయత్వంలోంచి బయట పడలేకపోయాను.

బయటపడిన మరుక్షణం అపరిచితుల ముందు అప్పటి దాకా నా ప్రవర్తనకు నేనే కించపడ్డాను.

"ఈ కొండమీద క్షణానికో అందమైన రూపు దాల్చే ఈ ఆహ్లాదకరమైన ప్రకృతి పోయగాలు ఎప్పటికప్పుడు కొత్త అనుభవంగా ఉంటుంది నాకు. ఆ మత్తులో పరిసరాలనే మరిచిపోతూ ఉంటాను.

"ఆయామ్ సారీ...పదండి." చాలా భావుకంగా అన్నాను నా ప్రవర్తనకు సంజాయిషీగా.

"పర్వాలేదు... నాకు కూడా అంతే. కొండ అంచు మీంచి కిందకు కనపడే సుందరమైన లోయల్లో మబ్బులు చేసే గారడీ చూస్తూ ఎంత సేపయినా కూర్చుండి పోవా లనిపిస్తుంటుంది. ఇక్కడ కనీసం వారం రోజులయినా ఉండందీ వెళ్ళ బుద్ధవదు. ఈసారి కాటేజీ దొరక్క పోవడం చూసి వెంటనే తిరిగెళ్ళిపోదాం అంటారేమోనని ఎంత బెంగెట్టుకు పోయానో... దేవుడిలా మీరు..."

నాకంటే భావుకంగా మాట్లాడుతూ నడుస్తున్నప్పుడు ఆమె నా పక్కనే ఉన్న ఆయన భార్య అనే యోచనన్నా లేకుండా ఆమె అందాలకు బందీలయి పోతున్న నా కళ్ళను మందలించుకుంటూ. "ఐతేవారే... మీ లాంటి వాళ్ళ కంపెనీ దొరకటమే నా అదృష్టం" అన్నాను ఆమె మాటలకు అడ్డొస్తూ.

"హమ్మయ్య! మా మీనాకి తగిన కంపెనీ దొరికింది. సౌందర్యారాధనలో ఇద్దరు కిద్దరూ పిచ్చివాళ్ళే. గంటల తరబడి కొండల చివర్న కూరుచునే బాధ తప్పింది నాకీ సారి—" అన్నాడాయన ఆమెవేపు చూసి నవ్వుతూ. అంత అందంగా మొహం ముడుచుకోడం ఈ ప్రపంచంలో ఏ స్త్రీకీ సాధ్యం కాదేమో ఆమెకు తప్ప అనిపించింది, ఆయన మాటలకి ఆమె మొహం చూస్తున్నప్పుడు.

అదిగో అలా పరిచయమయింది మీనాకితో నాకు.

"మీనాకి గారూ" తో మొదలయిన పరిచయం "మీనాక్షి" అని అనేంత వరకూ పెంపొందడం నా అదృష్ట విశేషాల్లో ఒకటి.

వందల్ని వేలుగా, వేల్ని లక్షలుగా, లక్షల్ని కోట్లుగా ఎలా పెంచటమనే ఉపాయాల ప్రపంచంలో నిత్యం జీవిత పోరాటం సాగిస్తున్న ఆయనకి ఇలా నాతో చిక్కినప్పుడల్లా మంచి దృష్టి లేకుండా భగవద్ధ్యానంలో కాలం గడపటమే ఎక్కువ నచ్చింది.

అంకెల కొలిమిలో చిక్కు లెక్కలేస్తూ చిక్కుకు పోయిన జీవితం ఇంత విశాలమయిన సుందర ప్రపంచంలో కొచ్చేసరికి రెక్కలు విచ్చుకుని, అందాల అంచులకు ఎగిరెళ్ళా లన్న ఆరాటం అంతా ఇంతా కాదు నాకు.

అలాటి భిన్న ధోరణుల మధ్య ప్రవేశించిన నాకు ఆమెతో చెలిమికి, చనువుకి అట్టే కాలం పట్టలేదు.

ఈ ప్రదేశంలో ఎక్కడెక్కడ దాగున్న అందాల గురించీ... మహర్షి తన్మయత్వంతో పూనేసే మధురమయిన సంగీతం గురించీ ... ఎంత చదివినా తనివి తీరని తీయని తెలుగు సాహిత్యపు లోతుల గురించీ అనంతంగా సాగే మా కబుర్ల మధ్య కాలం ఎంత కరిగిపోయేదో మాకు తెలిసేది కాదు.

శీతాకాలపు వెన్నెల రాత్రుళ్ళు మబ్బుల మాటుల్లో దాగున్న కొండల శిఖరాల మీంచి అగాధమైన లోయల్లోకి జీరాడే ప్రకృతి అందాలు చూస్తూ కాటేజ్ బయట కుర్చీల్లో కూర్చుని విపరీతమైన చలైనా లెక్క చెయ్యక. వెన్నెల పడి మరింత నన్నె కెక్కే ముగ్ధమోహనంగా కదిలే అందమైన ఆమె ప్రతి కదలికనీ మైమరిచి చూస్తూ, మనిషి నరను స్పందింప చేసే కబుర్లు చెప్పుకుంటూ మేం కూర్చుంటే, ఆయన ముసుగు తన్ని పడుకునే వాడు, పెందరాళ్ళే లేచి తెల్లవారు జామున సుప్రభాత సమయానికి గుళ్ళో కెళ్ళాలని.

ఏం తినే వాళ్ళమో, ఎప్పుడు పడుకునే వాళ్ళమో గుర్తుండేది కాదు మా ఇద్దరికీను.

అందమైన తన భార్య పరాయి మగాడితో గంటల తరబడి ఒళ్ళు మరిచి కబుర్లు చెప్పుకుంటూ కూర్చోటం ఎట్లా ఆయనకే మాత్రం అసూయ కలక్క పోగా, మేం ముగ్గురం కలిసి కూర్చున్నప్పుడు ఆయన్ని ఒరుసుకుని ఆమె కూర్చునే టప్పుడూ,

ఎక్కడ కన్నా కలిసి వెళుతున్నప్పుడు ఆయన చేతిలోకి తన చెయ్యి దూర్చి ఆయన మీదకు ఒరిగి ఆమె నడుస్తున్నప్పుడూ, ఏదైనా తినేటప్పుడు నా భాగం నా కిచ్చేసి వాళ్ళ భాగాన్ని ఒకళ్ళ నోటికి ఒకళ్ళు అందించుకుంటూ నా ఎదురుగానే తినేటప్పుడూ, ఆయన్ని ప్రత్యేకంగా అడిగి ఆయన కిష్టమైన చీర కట్టుకున్నప్పుడూ, ఆయన పరోక్షంలో మా ఇద్దరి మధ్యా గడిచిన కాలంలో విశేషాలని తు. చ. తప్పకుండ ఆయనతో మైమరిచి చెబుతున్నప్పుడూ, ముఖ్యంగా

మా కబుర్లు చాలించిన మరు క్షణం ఛెంగున లేచి ఆయన పక్కన దుప్పట్లో దూరి, ఆయన కౌగిట్లో కరుచుకుని పడుకునేటప్పుడూ, అతి ప్రయాసతో నిర్మించుకున్న నా అందాల సౌధాన్ని ఎవరో దుర్మార్గుడు, కొల్ల గొడుతున్నట్లూ, నా కోసం పూసిన పువ్వుని ఎవరో దారుణంగా నలిపేస్తున్నట్లూ, నా గురించే వర్షించే అమృతాన్ని ఎవరో దోసిళ్ళతో జుర్రుకుంటున్నట్లూ, అంత క్రితం వరకూ ముక్కూ మొహం తెలియని ఆమె మీద నా కేదో అధికార మున్నట్లూ, దాన్ని ఆమె ధిక్కరించి ప్రవర్తిస్తున్నట్లూ నా గుండెల్లో అసూయ దావానలంలా చుట్టు ముట్టేది. నా పరోక్షంలో ఆయన దుప్పట్లో దూరిన ఆమె ఆ లోపల ఆయనతో... ఆమె ప్రవర్తన రకరకాల వూహలుగా మనసు నిండా పిచ్చి పిచ్చి బొమ్మలు చెక్కుతుంటే, ఒంటరిగా నిద్ర రాక. .. ఓహ్. నా పరిస్థితి ఎంత దారుణంగా ఉండేదనీ.

ఆ నా సంకుచిత త్వానికి నాకు సిగ్గు కలక్క పోవడం అటుంచి ఆ మర్నాడు ఆమెని చూసిన మొదటి కొద్ది క్షణాలూ నా ఆవేదనని ఏదో రూపంలో ఆమె ముందు వ్యక్తం చేసే వాడిని!

ఆమె గ్రహించేదో లేదో తెలీదుగానీ ఆమె మరేదో గారడీ చేసి ఒక్క నిముషంలో తన మోహాల నన్ను


వాణిజ్య ప్రకటనలకు
ఆంధ్రప్రభ
ఉత్తమ సాధనం

ఋణం లభించును
రు. 20,000 లేదా అంతకు పైన ఋణం వ్యాపారాభివృద్ధికి షాపు, బిల్డింగ్, భూమి, థియేటర్, మిల్లులు, ఫ్యాక్టరీ లిమిటెడ్ కంపెనీలు, భారీ పరిశ్రమలపై సరసమైన వడ్డీకి సులభ వాయిదాలపై తిరిగి చెల్లించే పద్ధతిని లభించును, వ్రాయండి లేదా సంప్రదించండి.
ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే.
BOMBAY FINANCE
40, Tribhuvan Road,
Tejpal Bldg BOMBAY-4
Tel. No: 354698

ఉచితం ఉచితం !!
తెల్ల మచ్చలు
మా చికిత్స ప్రారంభించగానే మచ్చల రంగులో మార్పు వస్తుంది. పరీక్షించి మా మందు ఎంత పనిచేస్తుందో చూడండి. రోగ వివరాలు వ్రాసి ఉచితంగా ఒక ప్యాకెట్ మందు పొందండి.
LALIT AYURVEDIC
PHARMACY (AW)
P.O KATRI SARAI (GAYA)




డా. పి.వి.కె. రావ్, B.A.



సెక్స్ స్పెషలిస్ట్
(వైద్య విద్వాన్ - వైద్యాచార్య)
వివాహము వాయిదా వేయ
నవసరము లేదు. దురభ్యాస
ములవలన కలిగిన నరముల
బలహీనత, సుఖవ్యాధులకు
ఆయుర్వేద చికిత్స. పోస్టు ద్వారా కూడ
చికిత్స కలదు ...

రావూస్ క్లినిక్,
13. బి. రోడ్, తెనాలి. పోస్ట్: 700.

SUVARNA




జయప్రద
ఫైనాన్స్ సిండికేట్
మెయిన్ రోడ్, రాజమండ్రి-1

ఏలిక బేబీ/బాబు కావాలా!



ఆపరేషన్, ఇతర వైద్య చికిత్సలచే విసిగి
పోయిన స్త్రీలకు అనేకులకు మా పలు
ఔషధములు ఇచ్చిన యోగ్యతా పత్ర
ములు. స్త్రీ పురుష వంధ్యాదోష నివా
రణ నిపుణులు. ఉచిత వివరములకు

శ్రీ నాగార్జున మూలిక కుటీరం
రైల్వేస్టేషన్ వద్ద, రామాలయం వీధి,
తెనాలి - 2.


పడవేసేది!

ఆయన పంక్షంలో నాదగ్గర ఉన్నప్పుడు నా ప్రతిమాటనీ ఎంతో ఆరాధనతో వింటూ ఆ అందమైన కళ్ళలోంచి ఒక్కొక్క చూపు నాగుండెల్లోకి గురి చూసి విసురుతూ, నామనసులో తెలియని కొత్త కొత్త ఆశల చిగుళ్ళు రేపేది!

కొండమీద ఉన్న ఆ పది రోజులలా పది నిముషాల్లా గడిచి పోయాయి ఆమె సాన్నిధ్యంలో నాకు

ఒక్కొక్కప్పుడు జీవితంలో కలిసి రావడమనే పదానికి అర్థం— వాళ్ళదీ మా వూరే అని తెలిసినప్పుడు బోధపడింది.

తిరిగి వెళ్ళిపోదామనుకునే రోజొచ్చినప్పుడు నేను వేరేగా రైల్లో వెళ్ళిపోతానన్నా ఆమె కంటే ఎక్కువగా వాళ్ళ కార్లోనే రావాలని పట్టుపట్టింది ఆయనే.

మాటవరసకీ, మొహమాటానికీ అన్నాను గానీ, ఆమె నొదిలి ఒక్కణ్ణీ వెళ్ళిపోటానికి నాకెక్కడిదీ గుండెలా?

అదిగో అలా మొదలయిన పరిచయం — తిరిగొచ్చి దగ్గర్నుంచీ రోజుల్నించి, వారాల్నించి, నెలల్నించి పెరిగి ఏడాది దాటిపోయింది

ఈ ఏడాదిలో నా బ్రతుకు పూర్తిగా ఆమెకు అంకితమయిపోయింది!

ఒక్క రోజు ఆమెని చూడకుండా ఉండలేకపోవటం నా కో పెద్ద వ్యసనమై పోయింది!

ఐయామ్ ఎడిక్టెడ్ టు హెర్!

ఆఫీసు నుంచొచ్చేసిన సాయంకాలపు వేళలూ, ఆదివారాలూ, సెలవు రోజులూ — ఆమె సాన్నిధ్యమే నా బ్రతుకయి పోయింది!

ఒక్కొక్కప్పుడు ఆమె నా పెదల మీదాపించే చిరునవ్వు, ఎలా అర్థం చేసుకోవాలో బోధపడని ఆమె ప్రవర్తనా నా మతి పోగొట్టడమే కాక— నా నరనరాల్లోని రక్తాన్ని వేడెక్కించి పరుగులు తీయించేది!

రాత్రుళ్ళు చీకటిలో ఆమె అందాలన్నీ విశ్వరూపమై నా కళ్ళల్లో నిలిచి, నా వయసుని అల్లరి చేసే ఆట పట్టించడం రోజు రోజుకీ మరీ దుర్భరమై పోతోంది!

కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నప్పుడు గానీ, కలిసి నడుస్తున్నప్పుడు గానీ, మేం ఇద్దరమే తప్ప మరొకరు లేకుండా గంటలతరబడి గడిపేటప్పుడుగానీ, మా ఇద్దరి మధ్యా సభ్యత అనే అగాధమైన దూరం తప్ప ఒకప్పుడు భౌతికమైన దూరం కూడా ఉండేది కాదు నాతో మాట్లాడుతున్నప్పుడు ఆమె చూపిస్తున్న చనువు గానీ, ఆరాధనా పూర్వకంగా నేనామెని చూస్తున్నప్పుడు ఒక వింత అనుభూతి కలిగించే మత్తు, అవలించుకుని ఆమె కళ్ళల్లోంచి జాలువారే మైకపు చూపులుగానీ, ఆ చూస్తున్న ఒక్కో క్షణంలో గుండెల్లో ఆవేశం అదరించి చటుక్కున ఇద్దరి మధ్యా దోబూచులాడే చిన్న తెర తొలగించేద్దామనిపిస్తుంది.

కావాలన్నట్టు గాకుండా పువ్వుకన్నా మృదువైన ఆమె శరీరాన్ని అప్పుడప్పుడు తాకినప్పుడు కన్నా, అలాంటప్పుడు తమాషాగా నవ్వే ఆమె కనిపించని చిరునవ్వూ, ఆ కళ్ళల్లో చిన్న చిలిపితనమూ చూసినప్పుడు, నా మతి పోయేది.

ఆమె నా కోసమని ప్రత్యేకంగా తయారు చేసి నా కివ్వాలనుకున్న తినే వస్తువు ఏదైనా, ఏదో నెపం పెట్టి ముందు తిరస్కరించేవాడిని. అందువల్ల ఆమె పొందే బాధని, బలవంతంగా నా చేత తినిపించాలని ఆమె చేసే విశ్వ ప్రయత్నాన్నీ చూడాలనీ, దానివల్ల ఎప్పటికప్పుడు నా ఎడల ఆమెకున్న ఆరాధనాభావాన్ని అంచనా వేసుకుని నా గుండెలో ఆమె కూర్చునే పీటని మరింత ఎత్తు చేసేవాడిని.

ఈ ఉయ్యాలాటాన్ని ఇంక ఒక్క క్షణం భరించలేక, మనసుని మభ్యపెట్టలేక ఏమయితే అదయిందని సాహసించే నిర్ణయాని కొచ్చేవేళకి కాకీ నాళింది పండగా పడింతన్న సామెతగా ఆయన రెండు రోజులు క్యాంపు మీద వెళ్ళిపోవటం తటస్థించింది.

ఆ సాయంకాలం వెళ్ళీ వెళ్ళగానే —

"హమ్మయ్య" నువ్వొస్తావో రావోనని ఎంత బెంగెట్టుకు పోయానో తెలుసా మురళీ... ఆయన నెలాగా లేరు కదా—ఈ రెండ్రోజులూ రాత్రుళ్ళు పడుకోడాని కిక్కడకే వచ్చికూడదా? పూరితాన్ని ఆయన కూడా చెప్పమన్నారు నీతో.... వచ్చేయ్... దిక్కూ దిక్కూమంటూ ఒక్కత్తినీ ఉండలేని కొంపలో..." ఆమె అనేసరికి గుండె ఆత్రంతో ఎంత నంబరపడి పోయిందనీ! అంత మధురమయిన రాత్రి ఎంతకీ రానీకుండా అడ్డంగా పడిటే పగలుని తొక్కుకోని క్షణం లేదు

చీకటి పడీ పడగానే బయలుదేరి వెళ్ళాను.

రాత్రి పది గంటల దాకా కబుర్లతోనే గడిచిపోయింది.

ఆమే ఊబుతోంది.

నేను వినే స్థితిలో కూడా లేను.

ఆమె అణువణువులో ఎంత అందం పొదిగి ఉందో... ఆ ఒంపులలో ఎంత సొగసుగందాను ముందో... మొత్తం ఆమెని ఆస్వాదిస్తూ కూర్చున్నాను,

"నేను మాత్రం లోపలెందుకు పడుకోడం? ఈ హాల్లోనే ఇద్దరం పడుకుందాం—" అంటూ ఆమె ఆ ఏర్పాట్లకి లేసింది.


నా ఆలోచనలు మరింత దగ్గరగా వస్తున్న ఆమె మాటలూ, ఆమె తీరూ మరో మనిషి లేని ఆ ఇంట్లో నా అంచనాల్లో ఆమె—ఎంతోకాలం నుంచి లోపల లోపల దాచిపెట్టుకున్న కోరిక బయటికొచ్చి మరింత విశ్వరూపం దాలుస్తోంది

అంతవరకూ వెలుగుతున్న పెద్ద లైటు ఆర్పేసి జీరో బల్బు వెలిగించటంతో చిక్కటి నీలం కాంతి ఆమె నాక్రమించుకొని ఆమె అందాల్ని మరింత వెలిగించింది

"ఇంక పడుకుందామా? నువ్వు ఉదయ మే లేచెళ్ళాలి కదా" అందామె ఆమె మంచం మీద కూర్చుని.

నే నేం సమాధానం చెప్పలేదు కావాలనే. . .

"అప్పుడే నిద్రొచ్చే సిందా. . . నేనెలా?" అంటూ దగ్గిర కొచ్చి నా మంచం మీదకు వాలి అడుగుతున్నప్పుడు ఒత్తయిన పొత్తుటి జడ పయిం ఆమె జడ భుజాల వంపుల మీదొచ్చి మళ్ళీ తిరిగి నా గుండెల మీద అల్లరిగా పడి ఆ జుట్టులోంచి వెదజల్లుతున్న మల్లెల దండ నా మొహానికి దగ్గరగా వేలాడుతూ ప్రపంచంలో ఉన్న పరిమళాన్ని నా




జన్నిస్తున్నాడు, నీలం కాంతిని మరిపిస్తూ ఆమె కళ్ళ నీలాలు వస్తూటే ఆమె బుగ్గల మీంచి ఎర్రటి పెదవుల్లోకి జారి వెన్నెల కన్నీరు కారిపిస్తున్నప్పుడు ఎంతో కాలంగా అణిగి ఉన్న కోరిక వెయ్యి ఏనుగులతో వ్యక్తమవలేని నా నిగ్రహాన్ని కాలేసింది.

ఆ క్షణంలో గుండెల్లో రేగిన సంచలనం తాకిడికి నరనరాల్లో రక్తం ఉరకలువేస్తూ కెరటాలు లేచి విరిగి పడి ఒళ్ళంతా చెమట పట్టించేసింది.

ఆ ప్రకంపనం తాకిడికి తట్టుకోలేక అందుబాటులో ఉన్న ఆమెని చటుక్కున రెండు చేతులతోనూ పొదివి... మరింత దగ్గరకు లాక్కుని... ఆమె మెత్తటి జుట్టు మొహం మీద కప్పేసిన చిక్కటి చీకట్లో... ఎర్రటి ఆమె పెదవులు కనపడకపోతున్న నాకు విద్యుద్ఘాతం లాంటి మెరుపు మెరిసి నా కళ్ళు వచ్చుబారాయి.

నా మొహం మీద అంత గట్టి దెబ్బ పుట్టి బద్దలైగిరి దగ్గిరనుంచి సెగ వెంగిలిచి.

ఒక స్త్రీ అంత గట్టి దెబ్బ కొట్టగలదనికూడా నేనూహించనిది. అంతగా తాను మారు కావటానికి నా ఆలోచనలో లోపం ఎక్కడుందో ఆ క్షణంలో నా కష్టం కానిది.

ఆ అవస్థ నుంచి నే నింకా తేరుకోకుండానే హాల్లో లైటు వెలిగి గదంతా వెలుతురు పరుచుకుంది. చీకటింత అంత తప్పుడు పనికి పాల్పడ్డ నా మనసు ఒక్కసారి అంత వెలుగువ భరించలేపోయింది.

ఆమె నెమ్మదిగా చూడా ల్చొన్నొందో న్నట్ భయం చేత నా మొహం గుండెల్లో కూరుకుపోయింది.

ఆమె మంచం ఎత్తి వేయటమూ, లైటు ఆర్పేసి నాన్న గదిలోనికి వెళ్ళి తలుపు వేసుకోవటమూ శబ్దాల వల్ల తెలుస్తోంది.

పక్కే పడక వెలుతురు గదంతా పరుచుకున్న కొద్ది చీకటికి లేచి పోంతా కలియ చూశాను.

నిశ్శబ్దంతో కూడిన ఉక్కపోతం వెక్కిరిస్తోంది.

నేను చేసిన పనికి ఆమె కొన్ని క్షణాలు ఆవేశంగా మాట్లాడినా, కసి తీరా నన్ను తిట్టి వెళ్ళిపోయినా కొంత నయంగా నన్నా ఉండేది.

భయంకరమైన నిశ్శబ్దంలో విడిచి నా ప్రవర్తన

**పరిణింపి నన్ను మిముక్తంతు కోసం, నా ఎదుట నన్ను**

తం కొట్టుకోవటం, తలచి వెళ్ళిపోయింది.

చేతకానితనాన్నీ, అవివేకాన్నీ తప్పుడు ఆలోచనల్నీ చూసి హేళనగా, నిశ్శబ్దంగా నవ్వుతున్నట్లుంది ఆ చిన్ని వెలుతురు. భరించలేక ఆ గుడ్డి దీపాన్ని ఆర్పేశాను.

తోచి తోచని విచిత్రమైన ఆ పరిస్థితిలో ఆలోచనల పోటు మాత్రం విప్పుకోలేక, నిద్ర రాక, మెలకువ భరించలేక, ఏం చెయ్యాలో తెలియక ఎంత రాత్రి అలా గడిపానో నాకే తెలియలేదు.

తలుపు తట్టి ఆమె నిలేపి జరిగిందానికి క్షమించమని అడుగుదామన్నంత ఆవేశం వచ్చింది.

తలుపు తెరవకని ఆమె పన్నెక పులుగు కన్నా హీనంగా చూసే చూపు వూహాల్లో కొచ్చి ఆగిపోయాను.

బయటికి పారిపోదామనిపించింది.

ఆ పనీ చెయ్యలేక పోయాను.

ఏ క్షణంలో కళ్ళు నిద్ర కమ్ముకొందో తెలియలేదు నాకు.

"మూర్తిగారూ... లేవండీ బాబూ... చాలా పొద్దెక్కి పోయింది... ఇవాళ ఆఫీసు కెళ్ళరా ఏం?"

ఆ మాటలకి ఉలిక్కిపడి లేచిన నా కళ్ళ కెదురుగా కాఫీ కప్పుతో నవ్వుతూ నిలుచున్న ఆమె.

చటుక్కున మొహం దించుకున్నాను ఆ వెలిగే కళ్ళ 'కి చూడలేక.

"కాఫీ" అందామె కప్పు దించుకున్న నా మొహాని కెదురుగా తెస్తూ.

యాంత్రికంగా అందుకున్నాను.

ఆమె వెళ్ళిపోయింది.

రాత్రి ఏమీ జరగలేదా అనిపించింది ఆ క్షణంలో ఆమెని చూస్తే. అలా అనుకున్నందుకు నా మనస్సుకు నాకే సిగ్గేసింది.

మరొక్క క్షణం అక్కడుండే అర్హత కోల్పోయిన వాణ్ణిలా వెళ్ళిపోతే మంచిది రాత్రి జరిగిందానికి క్షమాపణ చెప్పకుండా. మళ్ళీ ఆమె గది ముందు నిలుచున్న నన్ను చూసి "వచ్చేస్తే వన్నాను కానీ కేం ఇలా వెళితే ఒక ఎట్టాగ తెలుసుకు రాదు మూర్తి. మీ బావ గారు... ఇవాళ రాత్రికూడా వచ్చేయిద్దా" అందామె చాలా సాధారణంగా నవ్వుతూ.

మరేం మాట్లాడ్డానికీ నాకు మాటలేం మిగల్లేదు. ★

స్థాపితం : 1910

ఊరగాయలకు అమూల్యమైన నూనెలు

అగ్‌మార్కు కాబడిన

**A. S. బ్రాండ్ పప్పు నూనె**

**మేనక బ్రాండ్ నువ్వుల నూనె**

ఊరగాయలను మెత్తబడనీయవు — బూజుపట్టనీయవు

చాలాకాలము నిల్వయుంచును. — అమితముగా రుచిని కలుగజేయును

16, 4, 2 కేజీల డబ్బాలలో పేకింగు చేయబడుచున్నవి.

ఇండియన్ గవర్నమెంట్ వారి అగ్‌మార్కు సీలును గమనించుకొనుడు.

డిపోలు : ★ డా. పుల్కక్కి స్ట్రీటు, తెనాలి. ఫోన్: 150

★ 1–3–166 రాజా మొదలియార్ స్ట్రీట్, కలాసిగూడ, సికింద్రాబాద్. ఫోన్: 76160

బళ్ళారి, గుంతకల్, విజయవాడ, ఒంగోలు, మద్రాసు, నంద్యాల, ఐరంపురం, కలకత్తా, జంషెడ్‌పూర్, నాగపూర్‌లలో మా ఏజంట్లు గలరు.

Manufacturers:

అంబటి సుబ్బన్న అండ్ కో., సామర్లకోట.

ఇండియాలో కెల్లా పెద్ద అగ్‌మార్కు ఎడిబుల్ ఆయిల్ పేకర్సు